ఆడుతున్నారు కదా. సత్యయుగంలో అతీత స్థితియే మంచిది లేకపోతే మీరందరూ పడిపోయినప్పుడు ఎవరు లేవదీస్తారు సత్యయుగంలోకి రావటం అంటే చక్రంలోకి రావటం మంచిది సత్యయుగంలో మీరు జన్మ తీసుకున్నప్పుడు నాకు ఆహ్వానం ఇవ్వండి. సంకల్పం చేస్తే వచ్చేస్తారు. సత్యయుగంలోకి రావటం అంటే చక్రంలోకి రావటం బాప్‌దాదాని కూడా స్వర్గపు విషయాలలో మీరు ఆకర్షణ చేస్తున్నారు. మంచిది. ఇన్నీ వైభవాలు అయితే ఉంటాయి. అవి అన్నీ తినలేరు కేవలం చూస్తూ ఉంటారు మంచిది.

ఈ విధంగా సదా సర్వ సమ ఆత్మలకు, సదా మాయజీత్‌లకు, జగత్‌జీత్ ఆత్మలకు, సదా సహజయోగి భవ అనే వరదాని పిల్లలకు, డబల్ సేవాధారులకు, డబల్ కిరీటధారులకు, డబల్‌లైట్ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## స్వరాజ్యం మీ యొక్క జన్మసిద్ధ అధికారం .......16-1-84

కదలని, అఖండ, అచంచల స్థితిలో స్థితులు చేసేవారు స్వరాజ్య అధికారి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా రాజ్యఅధికారి సభను చూస్తున్నారు మొత్తం కల్పంలో ఉన్నతోన్నత రాజ్యాధికారి సభ ఈ సంగమయుగంలోనే జరుగుతుంది. బాప్‌దాదా మొత్తం విశ్వం యొక్క బ్రాహ్మణ పిల్లలను సభను చూస్తున్నారు. రాజ్యఅధికారులు అందరూ నెంబర్‌వారీగా తమ సంపూర్ణ స్థితి యొక్క ఆసనంపై స్థితులై ఉన్నారు. స్వరాజ్యం యొక్క ఆత్మిక నషాలో నిశ్చింతా చక్రవర్తులై కూర్చున్నారు. ప్రతీ ఒక్కరి మస్తకం మధ్యలో మణి మెరుస్తూ ఎంత సుందరగా అలకంరించబడి ఉంది అని అందరి తలపై నెంబర్ వారీగా మెరుస్తున్న ప్రకాశ కిరీటాన్ని చూస్తున్నారు. అందరూ కిరీటధారులే కానీ నెంబర్‌వారీగా అందరి నయనాలలో బాప్‌దాదా యొక్క స్మృతి నిండి ఉన్న కారణంగా నయనాలలో స్మృతి యొక్క ప్రకాశం నలువైపులకి వ్యాపిస్తుంది. ఇలా అలంకరించబడిన సభను చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు. ఓహో నా రాజ్య అధికారి పిల్లలు అని. ఈ స్వరాజ్యం మాయాజీత్ యొక్క రాజ్యం అందరికీ జన్మ సిద్ధ అధికారం రూపంలో లభించింది. విశ్వరచయితకి పిల్లలు స్వతహాగానే స్వరాజ్యధికారులు స్వరాజ్యం అనేక సార్లు మీ యొక్క జన్మ సిద్ధ అధికారం. ఇప్పుడు కాదు కానీ చాలా చాలా పాతది అనేక సార్లు లభించిన అధికారం జ్ఞాపకం ఉందా! జ్ఞాపకం ఉంది కదా! అనేకసార్లు స్వరాజ్యం ద్వారా విశ్వ రాజ్యం పొందారు. డబల్ రాజ్యాధికారులు కదా! స్వరాజ్యం మరియు విశ్వరాజ్యం స్వరాజ్యం సదాకాలికంగా రాజయోగి నుండి రాజ్యాధికారిగా చేస్తుంది. స్వరాజ్యం తినేత్రి, త్రికాలదర్శి, మూడు లోకాల జ్ఞానసాగరులుగా అంటే త్రిలోకనాథులుగా తయారు చేస్తుంది. స్వరాజ్యం మొత్తం విశ్వంలో కోట్లలో కొద్దిమంది కొద్దిమందిలో కొద్దిమందిని విశేషాత్మలుగా తయారుచేస్తుంది. స్వరాజ్యం బాబా యొక్క కంఠహారంగా తయారు చేస్తుంది. భక్తులు స్మరణ చేసే మాలగా తయారుచేస్తుంది. స్వరాజ్యం బాబా యొక్క హృదయ సింహాసనాధికారిగా తయారుచేస్తుంది. స్వరాజ్యం సర్వప్రాప్తుల యొక్క ఖజానాకి యజమానులుగా తయారు చేస్తుంది. కదలని, అచంచలం, అఖండ సర్వ అధికారాలను ఇస్తుంది. అటువంటి

Created by Universal Document Converter

స్వరాజ్యధికారి శ్రేష్ఠ ఆత్మలే కదా! నేనెవరు? అనేది మొదట మంచిగా తెలుసుకున్నారు కదా నేనెవరు అనే బిరుదుల మాల ఎంత పెద్దది స్మృతి చేస్తూ వెళ్ళండి మరియు ఒకొక్క మణిని త్రిప్పుడూ వెళ్ళండి. ఎంత సంతోషం ఉంటుంది. మీ మాలను స్మృతిలోకి తీసుకురండి ఎంత నషా ఉంటుంది. అటువంటి నషా ఉంటుందా? డబల్ విదేశీయులకి డబల్ నషా ఉంటుంది కదా. అవినాశి నషా కదా. ఈ నషాని ఎవరైనా తక్కువ చేయగలరా సర్వశక్తివంతుడి ముందు ఏ శక్తి పని చేస్తుంది. సోమరితనం అనే గాఢ నిద్రలోకి వెళ్ళిపోతే మీ అధికారం అనే తాళం చెవి మాయ దొంగిలించేస్తుంది. కొంతమంది వాళ్ళకి తెలియకుండానే నిద్రలోకి వెళ్ళిపోతున్నారు. ఈ సోమరితనం యొక్క నిద్ర అప్పుడప్పుడూ మోసం కూడా చేస్తుంది. మరలా అనుభవం చెప్తున్నారు. నేను నిద్రపోలేదు మేల్కొని ఉన్నారు కానీ దొంగతనం జరిగిపోతుంది అది తెలియటం లేదు అని. జాగృతి జ్యోతులు సర్వశక్తివంతుల ముందు ఏ శక్తి ఉండదు, కదవలేదు. అటువంటి రాజ్యాధికారులేనా. మంచిది.

ఈరోజు కలయిక యొక్క సభలోకి వచ్చారు. ఎలాగైతే పిల్లలు తాము కలుసుకునే సమయం వరకు నేచి ఉంటారు. అలాగే బాబా కూడా పిల్లలతో కలుసుకోవటానికి ఆహ్వానం చేస్తారు. బాబాకి అన్నింటికంటే ప్రియాతి ప్రియమైన పని ఏమిటంటే పిల్లలని కలుసుకోవటం. వారిని అలంకరించి పాలించి, సమానంగా చేసి విశ్వం ముందు నిమిత్తంగా చేయటం ఇదే పని. దీనిలోనే బిజీగా ఉంటున్నారు. విజ్ఞానం వారికి ప్రేరణ ఇస్తారు అది కూడా పిల్లల కోసమే. భక్తులకి భావన యొక్క ఫలం ఇస్తారు కానీ పిల్లలనే ముందుంచుతారు. బిందువుని అయితే తెలుసుకోలేరు కదా దేవీదేవతలే తెలుసు. భక్తుల ముందు కూడా పిల్లలనే ప్రత్యక్షం చేస్తారు. అందరినీ ముక్తిలోకి తీసుకువెళ్ళిపోయేది కూడా పిల్లలైన మీకు సుఖ,శాంతిమయ రాజ్యం ఇవ్వటం కోసం. మంచిది.

ఈవిధంగా సదా స్వరాజ్య అధికారులకి, సదా కదలని అఖండ, అచంచలస్థితిలో ఉండే వారికి, సదా నషాలో అవినాశిగా ఉండేవారికి, డబల్ రాజ్యాధికారులకి బాప్‌దాదా యొక్క నయనాలలో నిండి ఉండే కంటిరత్నాలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## జనవరి 18 స్మృతి దివసం యొక్క గొప్పతనం ....... 18-1-84

మనోభిరాముడైన శివబాబా తన మనోహరమైన పిల్లలతో మాట్లాడుచున్నారు :-

ఈరోజు మధువనం యొక్క బాబా మధువనంలో పిల్లలను కలుసుకోవటానికి వచ్చారు.

1. ఈ రోజు అమృతవేళ నుండి స్నేహి పిల్లల స్నేహం యొక్క పాట, సమానపిల్లల కలయిక యొక్క పాట, సంపర్కంలో ఉండే పిల్లల ఉత్సాహంలోకి వచ్చే ఉత్సాహంతో నిండిన ధ్వని, బంధనాలలో ఉండే పిల్లల స్నేహంతో నిండిన మధురమైన నిందలు, కొంతమంది పిల్లల స్నేహమనే పుష్పాలు బాప్‌దాదా వద్దకు చేరుకున్నాయి. దేశ,విదేశీ పిల్లల సమర్ధసంకల్పాల యొక్క శ్రేష్ఠ ప్రతిజ్ఞలు అన్నీ బాప్‌దాదాకి సమీపంగా చేరుకున్నాయి. బాప్‌దాదా పిల్లలందరికీ స్నేహం యొక్క సంకల్పాలకు మరియు సమర్ధసంకల్పాలకు జవాబు ఇస్తున్నారు. సదా బాప్‌దాదా యొక్క స్నేహిభవ, సదా సమర్ధ,సమాన భవ, సదా ఉత్సాహ, ఉల్లాసాలతో సమీపభవ, సంలగ్నత యొక్క

Created by Universal Document Converter